ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 33.8 । కనిష్ఠం 19.7

3
కామారెడ్డి
జిల్లా వార్తలు
శనివారం 1 ఫిబ్రవరి 2025

నేటి నుంచి మెగా యోగా శిబిరం

కామారెడ్డి టౌన్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని అడ్లూర్ రోడ్డులో గల ఫ్రోబెల్స్ హైస్కూల్‌లో మెగా యోగా శిబిరాన్ని మూడు రోజుల పాటు భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ కమిటీ, స్వామి రాందేవ్‌బాబా, పరమార్థదేవ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు యోగా అసోసియేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో ఉదయం 5.30 గంటల నుంచి 7.30 వరకు ఈ శిబిరం కొనసాగుతుందని తెలిపారు. మిగిలిన వివరాలకు 94400 37948, 98855 63305 నెంబర్లకు సంప్రదించాలని తెలిపారు.



నిర్మలమ్మ.. కరుణించేనా?

కామారెడ్డి, జనవరి 31(ఆంధ్రజ్యోతి): కేంద్రంలో ముచ్చటగా మూడో సారి ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టింది. మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంట్ శీతాకాల బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పార్లమెంట్‌లో శనివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ఈ సారైన జిల్లాపై కరుణించి కేంద్ర ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు నిధుల వరద కురిపించాలని ప్రజలు ఆశిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా జిల్లాలోని రైల్వే ప్రాజెక్టులు పెండింగ్‌లోనే ఉంటూ వస్తున్నాయి. జాతీయ రహదారుల నిర్మాణం ప్రాజెక్టులు మంజూరైన పనులు ముందుకు సాగడం లేదు. కేంద్రం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా సామాన్యుడికి ఉపయోగపడేలా బడ్జెట్ ఉంటుందని జిల్లా వాసులు ఆశిస్తున్నారు. ఈ బడ్జెట్‌లోనైన జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రాజెక్టులపైన అయినా కరుణిస్తుందో లేదో చూడాలి.

- నేడు పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్
- జిల్లాలో పెండింగ్‌లో రైల్వే ప్రాజెక్టులు
- కామారెడ్డిలో ప్రజలకు తీరని రైల్వేగేటు కష్టాలు
- ముందుకు సాగని బోధన్ - బాన్సువాడ - బీదర్ రైల్వేలైన్
- రైల్వే డబ్లింగ్‌కు నిధులు మంజూరు చేసేనా?
- పెండింగ్‌లో జాతీయ రహదారుల పనులు
- కేంద్ర బడ్జెట్‌పై జిల్లా వాసుల్లో ఆశలు

కామారెడ్డి ప్రజలకు తీరని రైల్వేగేటు కష్టాలు

జాతీయ రహదారిపై రైల్వే క్రాసింగ్‌ల వద్ద రైల్వే బ్రిడ్జీలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి పట్టణ కేంద్రంలో అశోక్‌నగర్ రైల్వేగేటు వద్ద నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇదేమార్గం గుండా జిల్లా కలెక్టరేట్, ఎస్పీ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు ఉండడం, పాత బస్టాండ్, రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గం కావడంతో రైళ్లు వచ్చిపోయే సమయంలో గేటు పడడంతో కిలో మీటర్ల మేర ట్రాఫిక్ స్తంభిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రైల్వే గేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జ్ మంజూరు చేయాలని ప్రతిపాదనలు సైతం తయారు చేశారు. దీనికి కేంద్రం ఈ బడ్జెట్‌లో ఆమోదించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా నర్సన్నపల్లి వద్ద జాతీయ రహదారిపై ఉన్న రైల్వేగేటు వద్ద ఆర్‌వోబీ లేదా అండర్ పాసింగ్ బ్రిడ్జి వేయాలని వాహనదారుల నుంచి డిమాండ్ వస్తోంది.

ముందుకు సాగని బోధన్-బాన్సువాడ-బీదర్ రైల్వేలైన్

వెనుకబడిన ప్రాంతమైన బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలకు రైల్వే సదుపాయం కల్పించేందుకు గాను బాసర నుంచి బోధన్ - బాన్సువాడ మీదుగా కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ వరకు రైల్వేలైన్ వేయాలని ఈ ప్రాంత ప్రజలు ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. బాన్సువాడ- బీదర్ మధ్య దూరం 140కి.మీ., బాన్సువాడ - బోధన్ - బీదర్ రైల్వేలైన్ మంజూరుకు కృషి చేస్తామని ఎన్నికల సమయంలో నేతలు హామీలు ఇస్తూ వచ్చారు. కానీ లైన్ మంజూరుకు మాత్రం మోక్షం కలగడం లేదు. ఇక్కడ ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చేందుకు ఏ ఒక్కరు గట్టిగా ప్రయత్నించిన పాపాన పోలేదు. దీంతో ఈ రైల్వేలైన్ కలగానే మిగిలిపోతోంది. ఈ లైన్ కోసం గతంలో సర్వే కూడా చేశారు. ఆ తర్వాత మరిచిపోయారు. అలాగే కరీంనగర్ నుంచి పిట్లం వరకు కేకేవై (కరీంనగర్ - కామారెడ్డి - ఎల్లారెడ్డి) జాతీయ రహదారి నిర్మించాల్సి ఉంది. ఏళ్ల తరబడి ఈ జాతీయ రహదారి మంజూరైనప్పటికీ ఈ పనులకు నిధులు మంజూరు చేయడం లేదు. ఈ బడ్జెట్‌లోనైన నిధులు ఇస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

రైల్వే డబ్లింగ్ పనులకు ముందడుగు పడేనా?

దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ముథ్కేడ్ - నిజామాబాద్ - బాసర - కామారెడ్డి - హైదరాబాద్ వరకు రైల్వే డబ్లింగ్ లైన్‌కు గత ఏడాదిన్నర కిందట కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. డబ్లింగ్ లైన్ వేసేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను సైతం కేటాయించింది. మహారాష్ట్రలోని ముథ్కేడ్ నుంచి నిజామాబాద్ బాసర - కామారెడ్డి - హైదరాబాద్ మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోని డోన్ వరకు సుమారు 417 కిలో మీటర్ల మేర రైల్వేలైన్ డబుల్ లైన్‌గా మార్చడానికి రూ.4600కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులు మంజూరు చేసి ఏడాదిన్నర గడుస్తున్నా పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఈ డబ్లింగ్ లైన్‌కు కేంద్రం నిధులు మంజూరు చేసినప్పటికీ నిధులను విడుదల చేసి పనులు ప్రారంభిస్తే దశాబ్దాల కల నెరవేరనుంది. ఈ డబ్లింగ్ లైన్ పూర్తయితే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రైళ్ల రాకపోకలు మరింత పెరుగుతాయి. రవాణా సౌకర్యం సైతం మెరు గుపడనుంది. ఈ డబ్లింగ్ లైన్ పనులకు కేంద్రం ఈ బడ్జెట్‌లోనైన నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వందేభారత్ వచ్చేనా?

కామారెడ్డి-నిజామాబాద్-సిరిసిల్ల-మెదక్-సిద్దిపేట జిల్లాలకు చెందిన వేలాది మంది ముంబాయి, ఢిల్లీ, హైదరాబాద్‌లో జీవిస్తున్నారు. ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి దేశ వాణిజ్య రాజధాని ముంబాయి మధ్య దేవగిరి ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. నిత్యం వందలాది మంది ఎక్స్‌ప్రెస్ ద్వారా ప్రయాణిస్తుంటారు. ఈ మార్గంలో వందేభారత్ రైలు నడిపితే ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుంది. ప్రభుత్వం వందేభారత్ రైలు మంజూరు చేయాలని ఇక్కడి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.


నర్సన్నపల్లి రైల్వేగేటు
అశోక్‌నగర్ రైల్వేగేటు
కామారెడ్డి రైల్వేస్టేషన్

అర్ధాంతరంగా నిలిచిన గోదాం నిర్మాణ పనులు

- అన్నారంలో నిధులు లేక నిలిచిన పనులు
- నిధుల మేరకే నిర్మాణ పనులు
- గోదాం నిర్మాణాన్ని పూర్తి చేసి ఉపయోగంలోకి తేవాలంటున్న రైతులు


5

నిరుపయోగంగా పసుపు పరిశోధన కేంద్రం

- శిథిలావస్థకు చేరుకున్న భవనాలు
- వినియోగంలోకి తీసుకురాని పాలకులు, అధికారులు


5

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా ముందుగానే గుర్తించి పరిష్కరించాలన్న డీఆర్‌డీవో పీడీ సురేందర్
- నాగిరెడ్డిపేటలో ముందస్తు చర్యలు చేపట్టాలన్న ప్రత్యేకాధికారి రత్నం


6


విజేతకు హెల్మెట్ అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రహదారి భద్రతను ప్రతి ఒక్కరూ పాటించాలి

- జిల్లా రవాణాశాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి

కామారెడ్డి టౌన్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా రహదారి మాసోత్సవాల అవగాహన సదస్సులు దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా రవాణాశాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రవాణాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎంపీలతో మొదలుకొని గ్రామ ప్రజాప్రతినిధులు, కలెక్టర్ సహకారంతో చైతన్య కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను పాటించాలని అప్పుడే తమతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లదని అన్నారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలను, క్విజ్, డిబేట్, ముగ్గుల పోటీ విజేతలను, రోడ్డు భద్రత మాసోత్సవాల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన పోలీసు, కళా బృందం సభ్యులను, రవాణాశాఖ సిబ్బందిని ప్రశంసాపత్రాలు, హెల్మెట్ అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి మున్సిపల్
కమిషనర్‌గా మహేష్‌కుమార్

ఎల్లారెడ్డి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా మహేష్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎల్లారెడ్డిలో పని చేసిన శ్రీహరి రాజు బాన్సువాడ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో నిజామాబాద్ నగరంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసి పదోన్నతిపై ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న మహేష్‌కుమార్

ఆకట్టుకున్న కుస్తీ పోటీలు


బొమ్మన్‌దేవ్‌పల్లిలో కుస్తీ పోటీలో తలపడుతున్న మల్లయోధులు

నసురుల్లాబాద్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలోని బొమ్మదేవ్‌పల్లి గ్రామంలో గత మూడు రోజులుగా అల్లమప్రభు జాతర ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు శుక్రవారం నిర్వహించిన కుస్తీ పోటీలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం మండలంలోని బొమ్మన్‌దేవ్‌పల్లి గ్రామంలో కుస్తీ పోటీలు కావడంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు తెలంగాణ ప్రాంతానికి చెందిన మల్లయోధులే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక నుంచి మల్లయోధులు కుస్తీ పోటీలకు తరలివచ్చారు. చివరికి పోటీల్లో గెలుపొందిన విజేతకు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నగదు బహుమతిని అందజేశారు. అనంతరం అల్లమ ప్రభు జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నసురుల్లాబాద్ మండల్ ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో పోలీస్ బృందం వారి ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అన్నం సత్యనారాయణ, ఎంపీటీసీ మామిళ్ల నారాయణరెడ్డి, నసురుల్లాబాద్ సొసైటీ చైర్మన్ కొప్పుల గంగారాం, మండల గౌడ సంఘం పవన్ గౌడ్, వెంకన్న చారి, మహాదేవ్ విఠల్, మహేష్, శ్రీనివాస్‌గౌడ్, ఎం. గోపాల్‌రెడ్డి, హాజీపూర్ మాజీ సర్పంచ్ అరిగే అంజయ్య, మాజీ ఎంపీటీసీ లింగమయ్య, నసురుల్లాబాద్ మండల్ ఎస్సై లావణ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, యువకులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

- జిల్లా విద్యాశాఖాధికారి రాజు


మాట్లాడుతున్న డీఈవో రాజు

కామారెడ్డి టౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని జిల్లా విద్యాశాఖాధికారి రాజు అన్నారు. శుక్రవారం కర్షక్ బీఈడీ కళాశాలలో జరిగిన కేరీర్ కౌన్సెలింగ్ అండ్ గైడెన్స్‌కు సంబంధించి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. విద్యార్థులకు కౌమార జీవితం పట్ల అవగాహన, వాళ్ల కేరీర్ పట్ల జాగ్రత్త, భావోద్వేగాలను అదుపు చేసుకోవడం ఇటువంటి అంశాలను విద్యార్థులకు తెలియజేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. జిల్లాలోని 215 ఉన్నత పాఠశాలలో ఒక్కొక్క ఉపాధ్యాయుడు చొప్పున శిక్షణ ఇస్తారన్నారు. వారందరూ శిక్షణలో తగిన అంశాలను నేర్చుకుని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని వారి భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసి వారికి పరీక్షల పట్ల భయం పోగొట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమ సమన్వయకర్త వేణుగోపాల్ శర్మ, జిల్లా విద్యా శిక్షణ పరిశోధన సంస్థ పరిశీలకుడు వెంకటేశ్వర్, రిసోర్స్‌పర్సన్ శివ, నరసింహారావు, మల్లేశం, లోకేశ్వరరావు, సంతోష్‌కుమార్, సమన్వయ కర్తలు వెంకటరమణా రావు తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరు సౌత్ క్యాంపస్‌లో
సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

భిక్కనూరు, జనవరి 31(ఆంధ్రజ్యోతి): మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో మూడో సెమిస్టర్ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏపీఆర్వో సరిత మాట్లాడుతూ మొదటి సెమిస్టర్ పరీక్షల్లో 169 మంది విద్యార్థులకు గాను 162 మంది, మూడవ సెమిస్టర్‌లో 159 మంది విద్యార్థులకు గాను 155 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. కాగా పరీక్షా కేంద్రాన్ని ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్ తనిఖీ చేశారు.


పరీక్షలకు రాస్తున్న విద్యార్థులు


పాస్ మిషన్‌లను అందిస్తున్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

స్త్రీ నిధి రుణాలను
పాస్ మిషన్ల ద్వారా వసూలు చేయాలి

కామారెడ్డి టౌన్, జనవరి 31(ఆంధ్రజ్యోతి): స్త్రీనిధి రుణాలను పారదర్శకంగా పాస్ మిషన్ల ద్వారా తిరిగి వసూళ్లు చేయాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో పాస్‌మిషన్‌లను సమైఖ్య ప్రతినిధులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారిగా స్లంసమైఖ్య ప్రతినిధులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. స్త్రీనిధికి సంబంధించిన రుణాలు సులభంగా, పారదర్శకంగా బ్యాంకులకు వెళ్లనవసరం లేకుండా పాస్ యంత్రాల ద్వారా చెల్లించవచ్చని తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.పాస్‌మిషన్స్ ద్వారా రుణాలు వందశాతం సకాలంలో చెల్లించాలని ప్రతినిధులకు సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ శ్రీధర్‌రెడ్డి, స్త్రీనిధి రిజనల్‌మేనేజర్ కిరణ్‌కుమార్, సమైఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

సదా మీ సేవలో...
పత్రిక సరఫరాలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నా మరియు కొత్త కాపీ బుక్ చేసుకోవడానికైనా ఈ దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు..
కామారెడ్డి - ఎల్లారెడ్డి
90322 16482
అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11454
బ్రాంచ్ మేనేజర్ సెల్: 99854 11451

108 అంబులెన్స్‌లో ప్రసవం



బిడ్డను అప్పగిస్తున్న ఈఎంటీ

కమ్మర్‌పల్లి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చౌట్‌పల్లి గ్రామానికి చెందిన సురేఖ రెండో కాన్పునకు పురిటి నొప్పులతో బాధ పడుతుండగా కుటుంబసభ్యులు కమ్మర్‌పల్లిలోని 108 అంబులెన్స్‌కు సమాచారమిచ్చారు. దీంతో 108 అంబులెన్స్ సిబ్బంది సకాలంలో చౌట్‌పల్లి చేరుకుని ప్రథమచికిత్స అందిస్తు జగిత్యా ల జిల్లా మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటినొప్పులు అధికం కావడంతో ఈఎంటీ సుంకరి విజయ్‌కుమార్, పైలెట్ శ్రీనివాస్ ఈఆర్‌సీపీ వైద్యుల సలహాల మేరకు 108 అంబులెన్స్‌లోనే ఆమెకు పురుడు పోశారు. ఆడబిడ్డ జన్మించగా తల్లీబిడ్డలు మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తల్లిబిడ్డ క్షేమంగా ఉంది.

ఎంపీటీసీ స్థానాల మార్పుపై అభ్యంతరాలు



కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

కోటగిరి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): పొతంగల్ మండలంలో పలు ఎంపీటీసీ స్థానాల్లో మార్పులు, చేర్పులు చేపట్టడంపై ఆయా గ్రామాల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. పొతంగల్ మండలంలో 7 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఓ స్థానాన్ని పెంచారు. హంగర్గ పరిధిలో హెగ్డోలి, బాకర్ ఫారం ఉండగా విభజనలో బాకర్ ఫారాన్ని హంగర్గలో ఉంచుతూ హెగ్డోలి గ్రామాన్ని దోమలెడ్గిలో కలపడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. సోంపూర్, టాక్లీ గ్రామాలను వేర్వేరు ఎంపీటీసీ పరిధిలో చేర్చడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో ఉన్నట్లుగానే తమను కొనసాగించాలని కోరారు. అభ్యంతరం వ్యక్తం చేసిన వారిలో నాయకులు నాగరాజు గౌడ్, దిగంబర్, శ్రీనివాస్ రావు, రాంబాబు, దిగంబర్ పటేల్ పాల్గొన్నారు.

వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యపై దృష్టి సారించాలి

కోటగిరి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా కార్యదర్శులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం తాగునీటి సరఫరా స్పెషల్‌డ్రైవ్‌పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పైపులైన్‌లు లీకేజీ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సింగిల్ ఫేజ్, చేతిపంపులు, సీడబ్ల్యూఎస్ పథకాలు సక్రమంగా పని చేస్తున్నాయో లేదో చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో చందర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

ఏర్గట్ల, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని జిలా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యా యుల ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం మండలస్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించగా కేజీబీవీ పాఠశాలకు చెందిన శ్రీనిధి ప్రథమ బహుమతి, జడ్పీహైస్కూల్ తడపాకల్ విద్యార్థికుల్షన్ ద్వితీయ బహుమతి, జడ్పీ హైస్కూల్ ఏర్గట్ల విద్యార్థి అన్ని హబాను, పూజితలు తృతీయ బహు మతులు గెలుపొం దారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధా నోపాధ్యాయులు ప్రసాద్, రాజశేఖర్, సుధాకర్, రవి, వినోద్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్

కమ్మర్‌పల్లి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి ఫిజిక్స్ టాలెంట్ టెస్టులో కోనాసముందర్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని రుచిత ప్రథమ స్థానంలో నిలిచినట్లు పరీక్షల నిర్వహణ ఇన్‌చార్జి సరోజనలక్ష్మీ తెలిపారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థుల చొప్పున హాజరైనట్లు తెలిపారు. సైన్స్ టాలెంట్ టెస్టుకు వరుసగా రెండు, మూడుస్థానాలు చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలలకు చెందిన సబాసాదియా, కేజీబీవీ పాఠశాలకు చెందిన తనుష్క దక్కించుకున్నట్లు తెలిపారు. విజేతలైన విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి.సాయన్న, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. మండలస్థాయిలో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 4న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో పాల్గొంటారన్నారు.

మోర్తాడ్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో భౌతిక రసాయనశాస్త్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం టాలెంట్ టెస్టు నిర్వహించారు. టాలెంట్ టెస్టులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. సుంకెట పాఠశాలకు చెందిన ఎ.శ్రీహిత, బి.అనుశ్రీ, సీహెచ్.జాన్సీలు ఎంపికై మొదటి మూడు స్థానల్లో ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఫిజికల్ సైన్స్ ఫోరం ప్రెసిడెంట్ మామిడి రవిందర్, భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు రవి, గణేష్, మధు, లత, ఉమమహేశ్వర్‌లు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ముప్కాల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కిసాన్‌నగర్‌లో ఐదుగురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా చెక్కులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, దాసరి వెంక టేష్, రాంరాజ్‌గౌడ్, ఎంబరి శరత్, రహీమొద్దిన్, అశ్వక్, రమాకాం త్, శివ పాల్గొన్నారు.

కిక్‌బాక్సింగ్‌లో గోల్డ్‌మెడల్



మెడల్ సాధించిన రాఘవి

ముప్కాల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : గత నెల 27వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ స్టేట్‌కిక్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొన్న బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఒడ్డి రాఘవి గోల్డ్ మెడల్ సాధించింది. పోటీలలో వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొనగా రాఘవి ఉత్తమ ప్రతిభ కనబర్చిన శిక్షణ ఇచ్చిన పీఈటీ శ్రీనివాస్ చిట్టాపూర్ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పోస్టర్ల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మాదిగ విద్యార్థి యువ గర్జన పోస్టర్లను శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదిగ జేఏసీ జిల్లా ఇన్‌చార్జి మోతె భూమన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ యూని వర్సిటీలో జరిగే మహాగర్జన సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు వినోద్, గంగాధర్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

● బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతో



పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

బోధన్‌రూరల్,జనవరి31(ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్‌లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, వైద్య సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని ఏకచక్ర నగర్‌లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో పూర్తిస్థాయి మందులు ఉన్నాయా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి పెట్టాలన్నారు. ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక రకాలుగా కృషి చేస్తుందని, వైద్యులు, వైద్య సిబ్బంది సమయ సమన్వయంతో వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత తప్పకుండా పాటించాలని సూచించారు. ఆయన వెంట పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సమత, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

నవీపేట, నాగేపూర్ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన ఆర్‌జేడీ



నవీపేటలో రికార్డులను పరిశీలిస్తున్న ఆర్‌జేడీ

నవీపేట, జనవరి 31(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలతో పాటు నాగేపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను శుక్రవారం పాఠశాల రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నవీపేట జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాగేపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. రాబోయే 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అశోక్, పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్



విద్యార్థులతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రాజు

ఆర్మూర్‌టౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల హాజరును ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పదోతరగతి విద్యార్థులకు సిలబస్ గురించి, పరీక్షల సన్నద్ధత గురించి వారిని విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. అలాగే మెనూ ప్రకారం భోజనం కచ్చితంగా ఉండాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

పోచంపాడ్ ఎస్‌బీఐలో చోరీకి యత్నించిన వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

మెండోర, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) మండలంలో పోచంపాడ్ ఎస్‌బీఐలో చోరీకి యత్నించిన నెహ్రూనగర్ కాలనీకి చెందిన శ్యామ్ అనే యువకుడిని పట్టుకొని కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై నారాయణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి పోచంపాడ్ ఎస్‌బీఐ బ్యాంకు షట్టర్ తాళం అద్దాలు పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డారని శుక్రవారం ఉదయం వచ్చి చూసేసరికి జరిగిన సంఘటనపై బ్యాంకు మేనేజర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై బ్యాంకులో ఉన్న సీసీ కెమెరాల పటేజీలను పరిశీలించగా నెహ్రూనగర్ కాలనీకి చెందిన శ్యామ్‌గా గుర్తించారు. అతనని ఇంటి వద్ద పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకున్నాడని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై తెలిపారు.

రామారెడ్డి మండలం నుంచి సింగిరాయిపల్లి గ్రామం తొలగింపు

రామారెడ్డి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం సింగిరాయిపల్లి గ్రామం తొలిగి పోయిందని శుక్రవారం రామారెడ్డి ఎంపీడీవో ఏలేటి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మండలం అయినా పాల్వంచ మండలంకు వెళ్లి నందున రామారెడ్డి మండలం ఒక ఎంపీటీసీ ఏర్పాటు కొరకు డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరిగింది. ఇది కొత్త ఎంపీటీసీ స్కూల్ తండా ఎంపీటీసీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విషయంలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న తెలపాలని రామారెడ్డి ఎంపీడీవో ఏలేటి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.

పచ్చలనడ్కుడలో మినీ నీటి ట్యాంకు శుభ్రం చేయండి

వేల్పూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న మినీ మంచినీటి ట్యాంకు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ ట్యాంకు పాకురు పట్టి నీళ్ల కలుషిత మవుతున్నా ఆ ట్యాంకు అడుగు బాగంలో వేసిన సీసీపై చెత్తచెదరం నిండి నీళ్ల నిల్వడంతో పాకురుగా మారింది. ఈ ట్యాంకు వద్దకు విద్యార్థులు నీటిని తాగడానికి వెళ్తే పాకురు పడ్డ కాలు జారీ పడుతున్నారు. ఈ ట్యాంకు పంచా యతీ సిబ్బంది శుభ్రం చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆ కాలనీ వాసులు తెలిపారు. దీంతో ట్యాంకు చుట్టు పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగినప్పటికీ వాటిని తొలగించకపోవడంతో ట్యాంకు చుట్టు పరిసరాలు అపరిశుభ్రంగా మారింది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు ట్యాంకును మరమ్మత్తులు చేయాలని, ట్యాంకు చుట్టు పాకురును సిబ్బందిచే తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

లక్ష డప్పులు - వేయి గొంతుకలు సభను విజయవంతం చేయండి

పెద్ద కొడప్‌గల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరి 07 హైదరాబాద్ నగరంలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ నున్న లక్ష డప్పులు వేయి గొంతుకలు సభను విజయవంతం చేయాలని మండల మాదిగ సోదరులకు ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రూసేగాం భూమయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం మండల అధ్యక్షులు సర్వగల్ల రవీందర్ ఆధ్వర్యంలో పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట డప్పు వాయిస్తూ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రూసేగాం భూమయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం గర్వకారణంగా ఉందని, మంద కృష్ణమాదిగకు అభినందనలు తెలిపేందుకు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగ సోదరులతో పాటు, ఉపకులాల వారు, కవులు, కళాకారులు, బిసి తరగతుల వారు ఈ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు మారుతి, సాయిలు, యేసు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన అదనపు నిధులు తెప్పించాలి

ఎల్లారెడ్డి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకు మధ్యాహ్న భోజన అదనపు విధుల నుంచి ప్రభుత్వం తప్పించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎ.కుశాల్ అన్నారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాణిక్యంకు జిల్లా విద్యాశాఖ అధికారులు విధుల నుంచి తొలగింపు ఉత్తర్వులు అందజేయడంతో గురువారం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద స్పృహ తప్పి పడిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శుక్రవారం ఆయనను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎం.రమేష్ కుమార్, ప్రతినిధులు మధుసూదన్ రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

అధికారులు విధులు సక్రమంగా నిర్వహించాలి

రామారెడ్డి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): త్వరలో ఎండాకాలం వస్తున్నందున గ్రామాల్లో నీటి ఏద్దది ఏర్పడ కుండా చూడాలని రామారెడ్డి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. రామ రెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన అధికారుల ప్రత్యేక సమా వేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో తండాల్లో నీటి వసతి ఉన్న ప్పుడు ముందస్తు చర్యలు చేపట్టి పై అధికారులకు నివేదికలు పంపిన ప్పుడే పూర్తి న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ముందస్తుగా ప్రస్తుతం ఉన్న బోర్లు మరమ్మతులు చేసుకొని ఉంచాలని పలు సలహాలు సూచనలు పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏలేటి తిరుపతి రెడ్డి, ఏఇ వంశీ తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి వైశ్య సంఘం ఆధ్వర్యంలో పూజలు

రామారెడ్డి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆర్యవైశ్య సం ఘం ఆధ్వర్యంలో శుక్రవారం వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవ సందర్భంగా అమ్మవారికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహాసభ రాజకీయ విభాగం ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు పడిగేల శ్రీనివాస్ గుప్తా, గ్రామ వైశ్య సంఘం అధ్యక్షులు చీకోటి మురళీధర్ గుప్తా, గౌరవ అధ్యక్షులు బచ్చు కరుణాకర్ గుప్తా, కార్యదర్శి పాత రమేష్, కోశాధికారి కూకుట్ల కేదార్, మాజీ ఉపసర్పంచ్ పోతునూరి ప్రసాద్, నాయకులు కొమ్మ రాజేశ్వర్, కొమ్మ సత్యం, పడిగేల బాల చంద్రం, ఆర్యవైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కుష్ఠువ్యాధిపై అవగాహన

● అవగాహన కల్పించిన ఆరోగ్య సిబ్బంది

మోర్తాడ్, జనవరి31(ఆంధ్రజ్యోతి): మోర్తాడ్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ప్రపంచ కుష్ఠువ్యాధి సందర్భంగా చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు కుష్ఠువ్యాధిపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, బాలరాజు, ఎఎన్‌ఎం విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెర్కిట్: మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గిరిబాబు కుష్ఠ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్ఠువ్యాధి ముఖ్యంగా చర్మాన్ని, నరాలను ప్రభావితం చేస్తుందని, ఈ వ్యాధి మల్టిడ్రగ్ థెరపీ ద్వారా చికిత్స నిర్వహిస్తారని వివరించారు. కుష్ఠు వ్యాధి లక్షణాలు ముందుగా గ్రహించి తగిన చికిత్స తీసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రవీందర్, ఆరోగ్య కార్యకర్త జక్కుల మోహన్, ఆశకార్యకర్తలు అరుణ, సుభద్ర, రమా పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: మామిడిపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య అధికారి గిరిబాబు మాట్లాడుతూ లెప్రసీ వ్యాధి చర్మాన్ని నరాలను ప్రభావితం చేస్తుందన్నారు. ఈ వ్యాధికి మల్టిడ్రగ్ థెరపీ ద్వారా చికిత్స అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రవీందర్, వైద్య సిబ్బంది జక్కుల మోహన్ పాల్గొన్నారు.

మన గ్రోమోర్ సెంటర్‌ను రైతులు వినియోగించుకోవాలి

● కేఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య



కమ్మర్‌పల్లిలో మన గ్రోమోర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కేఎంసీ చైర్మన్ పాలెపు నర్సయ్య

కమ్మర్‌పల్లి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో రైతుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన మనగ్రోమోర్ సెంటర్‌ను పరిసర ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకోవాలని కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య అన్నారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మన గ్రోమోర్ సెంటర్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన గ్రోమోర్ సెంట ర్‌లో కంపెనికి సంబంధించిన విత్తనాలు, ఎరువులు తదితర నాణ్యమైన ఉత్పత్తులు లభిస్తాయని పరిసర ప్రాంత రైతులు ఈ అవకశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఎరువులను ఆయన కొనుగోలు చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రమ్యశ్రీ, కేఎంపీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట రవి పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజం: ఎంపీడీవో

రెంజల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ రీత్యా ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని ఎంపీడీవో వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్ అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని బోర్గాం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న నర్సింహ రెడ్డి పదవి విరమణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నర్సింహ రెడ్డి దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో నర్సింహ రెడ్డి 38 సంవత్సరాల ఉద్యోగ వృత్తిలో అనేక సేవలను అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మాజీ జిల్లా అధ్యక్షులు ఇల్తెపు శంకర్, ఎంఈవో ఆంజనేయులు, సూపరిండెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా తయారీదారుల బైండోవర్

గాంధారి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): నాటుసారాకు సంబంధించి తయారుదారులను శుక్రవారం తహసీల్దార్ సతీష్‌రెడ్డి ఎదుట ఎక్సైజ్ అధికారులు బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ మండలంలోని గండివేట్ తండాకుచెందిన రమావత్ దోలి, విస్లావత్ సోమ్లాలను తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. బైండోవర్ రెండు సంవత్సరాల కాలం ఉంటుందని నిబంధనలు ఉల్లంఘించినట్లయితే రూ.2లక్షలు లేదా ఏడాది జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైన నాటుసారా, కల్తీకల్లు విక్ర యించిన తయారుచేసిన ఎక్సైజ్ చట్టం ప్రకారం చర్య లు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ షాకిర్ అహ్మద్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మాసోత్సవాల ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ

ఆర్మూర్‌టౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి మామిడిపల్లి చౌరస్తా వరకు శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించగా వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలపై ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్‌రూల్స్ పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారిద్దామని, సీటుబెల్ట్ ధరించి, పరిమి తికి మించి వాహనాల్లో కూర్చోకూడదని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడప వద్దని, మద్యం సేవించి వాహనాన్ని నడపవద్దని ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో ఏఎస్సై చిన్నయ్య, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయ భవనం పరిశీలన



ఆలూర్‌లో ఎంపీడీవో కార్యాలయం భవనాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆర్మూర్‌రూరల్, జనవరి31(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ భవనం ఏర్పాటుకు శుక్రవారం ఆర్మూర్ ఎంపీడీవో సాయిరాం, ఆలూర్ తహసీల్దార్ రమేష్ నూతన భవనాన్ని పరిశీలించారు. ఆలూర్ మండలంగా ఏర్పడి రెండేళ్లు కావస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో తహసీల్ కార్యాలయం ఒక్కటే ఏర్పాటైంది. మండల పరిషత్, పంచాయతీరాజ్ కార్యాలయాలు ఆర్మూర్‌లోనే ఉన్నాయి. మండల ప్రజలకు పరిపాలన సౌలభ్యం కోసం ఆలూర్‌లో ఎంపీడీవో కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి మహిళా సంఘ భవనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజలింగం, గ్రామస్థాయి అధికారులు ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆర్మూర్‌రూరల్, జనవరి31(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అయేషా అన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో, వివిధ గ్రామాల ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్ళి ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం మైనారిటీ పాఠశాలలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం విద్యార్థినులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఉదయ్, సంతోష్, యోగేష్, ఎఎన్‌ఎంలు జమున, నాగలత, పద్మ, భూలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

రథానికి నూతన చక్రాల వితరణ



రథం వద్ద గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు

ఏర్గట్ల, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయానికి సంబంధించిన రథానికి గ్రామానికి చెందిన రాజారం నర్సయ్య తన సొంత ఖర్చులతో నూతన చక్రాలు తయారు చేయించి శుక్ర వారం గ్రామాభివృద్ధి కమిటీకి అప్పజెప్పడంతో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు కారుపాకల నర్సయ్య, క్యాషియర్ సోమలింగారెడ్డిలు పాల్గొన్నారు.

ఆర్మూర్ నూతన తహసీల్దార్‌గా సత్యనారాయణ

పెర్కిట్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ నూతన తహసీల్దార్‌గా సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తహసీల్దార్‌గా పనిచేసిన గజానన్ ముప్కాల్‌కు బదిలీ కాగా మోర్తాడ్ మండలం బదిలీపై ఆర్మూర్ తహసీల్దార్‌గా సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సం దర్భంగా నూతన తహసీల్దార్ సత్యనారాయణకు గజానన్ పుష్పగుచ్ఛం, శాలు వతో అభినందనలు తెలిపారు. అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, కాంగ్రెస్ నాయకులు కొంతం మురళీ, తదితరులు నూతన తహసీల్దార్ సత్యనారాయణకు పుష్పగుచ్ఛం శాలువతో శుభాకాంక్షలు తెలిపి ఆహ్వానం పలికారు.

ముప్కాల్ తహసీల్దార్‌గా గజానన్

ముప్కాల్ : ముప్కాల్ నూతన తహసీల్దార్‌గా కన్నాజీ గజానన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఇదివరకు తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన కృష్ణ మోర్తా డ్‌కు బదిలీ కాగా ఆర్మూర్ నుంచి బదిలీపై వచ్చిన గజానన్ బాధ్య తలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది గజానన్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డీటీ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

పదేళ్ల పాలనలో ప్రజల్ని మోసం చేశారు

భీమ్‌గల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): పదేళ్ళ పాలనలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ప్రజలను మోసం చేశారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, జిల్లా ప్రధానకార్యదర్శి స్వామి, రమేష్‌లు అన్నారు. శుక్రవారం భీమ్‌గల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లు పాలించిన బీఆర్‌ఎస్ నాయకులు డబుల్‌బెడ్‌రూం, కాళేశ్వరం, ఇంటికో ఉద్యోగం, కేజీటూ పీజీ వరకు ఉచిత విద్య, దళితులకు మూడెకరాల భూమి అనేక హామీల ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలు మోసం చేయడంతో ఎన్నికల్లో ఓటమితో గుణపాఠం చెప్పారన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సెల్ నాయకులు అనంత్‌రావు, గోపాల్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగేంద్రబాబు, కౌన్సిలర్ సీహెచ్.గంగాధర్, మండల యువజన అధ్యక్షుడు అవినాష్, సోషల్ మీడియ జిల్లా కోఆర్డినేటర్ దొన్కంటి రాజేష్, ముచ్కూర్ సొసైటీచైర్మన్ దేవేందర్, మాజీఎంపీటీసీలు మూడేళ్ళ అశోక్, ఏశాల కృష్ణవల్లి, ఎన్‌ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు రహమన్, జిల్లా కిసాన్ కేత్ కార్యదర్శి తోట శివ, క్రాంతి, సురేష్, జాన్సన్, సాగర్, నవీద, జిశాన్, మీరాజ్, శీను, నవీన్, సంతోష్, జనార్ధన్, రాము, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



• నిరుపయోగంగా ఉన్న పసుపు పరిశోధన కేంద్ర భవనాలు

నిరుపయోగంగా పసుపు పరిశోధనా కేంద్రం!

• శిథిలావస్థకు చేరుకున్న భవనాలు • వినియోగంలోకి తీసుకురాని పాలకులు, అధికారులు

వేల్పూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండల కేంద్రంలోని అంక్సాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఆనుకొని నిర్మించిన పసుపు పరిశోధన (పసుపు సామాన్య సౌలభ్య) కేంద్రం భవనాలు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుకున్నాయి. ఆర్మూర్ సబ్‌డివిజన్‌లో పసుపు పంటను ఎక్కువ మొత్తంలో సాగు చేస్తుండడంతో రైతులకు అందుబాటులో ఉండేందుకుగాను గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో 6 ఏప్రిల్ 2008న అప్పటి ఉన్నత విద్యాశాఖ మంత్రి ధర్మపురి శ్రీనివాస్, ఎమ్మెల్యే శనిగరం సంతోష్‌రెడ్డి ఈ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సుమారు 16 ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఈ భవనాలకు ప్రారంభోత్సవం చేయకముందే శిథిలావస్థకు చేరుకుంది. ఎస్‌జీఎస్‌వై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రత్యేక పథకం కింద పసుపు సామాన్య సౌలభ్యకేంద్రానికి రూ.35లక్షల 80వేలు మంజూరుచేశారు. అప్పట్లో ఈ భవన నిర్మాణ పనులు మందకొడిగా సాగుతూ చివరికి పనులు పూర్తిచేశారు. అప్పటినుంచి ఈ భవనం అందుబాటులో లేక పసుపు రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పసుపు సౌలభ్య కేంద్రం భవనంలో విలువైన వస్తువులను అపహరించుకుపోయారు. అంతేగాకుండా ప్రస్తుతం కూలీలకు నిలయంగా మారడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని స్థానికులు తెలిపారు. ఏ రకం విత్తనం వేయలో ఏ పద్ధతిలో పసుపు పంటను సాగు చేయలో తెలిపే శిక్షణ ఇచ్చే కేంద్రం వినియోగంలోకి రాకపోవడంతో పసుపు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండించిన పసుపు పంటకు తెగుళ్లు సోకినప్పుడు, పంట దిగుబడి రావడం కోసం సలహాలు, సూచనలు ఇచ్చే శాస్త్రవేత్తలు లేకపోవడం పసుపు పంటను సాగు చేసే రైతులు అగచాట్లు పడుతున్నారు. వేల్పూర్‌తో పాటు మోర్తాడ్, భీమ్‌గల్, కమ్మర్‌పల్లి, బాల్కొండ, తదితర మండలాల్లో పసుపు రైతులకు ఈ పసుపు పరిశోధన కేంద్రం రైతులకు సౌకర్యంగా ఉంటుందన్న భవనతో ఈ కేంద్రాన్ని ఇక్కడ నిర్మించారు. పసుపు సాగులో మేళకువలు, నూతన వంగడాలు, కొత్త మార్పులు, సాగు విధానం, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు అందించే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని నిర్మించారు. భవనం నిర్మించినప్పటికీ తగిన సిబ్బంది, అధికారులను కేటాయించకపోవడంతో సుమారు 16ఏళ్లుగా నిరుపయోగంగానే పడి ఉంది. పెద్దమొత్తంలో పసుపు పంటకు పెట్టుబడులు పెట్టి ఆశించిన మేరకు పంట దిగుబడి రాకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ పసుపు పరిశోధన కేంద్రంలో సిబ్బంది లేక ఈ భవనాలు వినియోగించుకోపోవడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయి. అప్పట్లో ఈ పసుపు పరిశోధన కేంద్రం ఏడెకరాల భూమిని కొనుగోలు చేసి భవనాలు నిర్మించారు. ప్రస్తుతం భవనం ముందున్న ఖాళీ స్థలం వివిధ పంట ధాన్యం ఆరబెట్టుకోవడానికి రైతులు వినియోగించుకుంటున్నారు. పాలకులు స్పందించి పరిశోధనా కేంద్రాన్ని మరమ్మతులు చేపట్టి సిబ్బందిని, శాస్త్రవేత్తలను నియమించి వినియోగంలోకి తేవాలని రైతులు కోరుతున్నారు.

వినియోగంలోకి తేవాలి

• మిట్టపల్లి మహిపాల్, పసుపు రైతు, అంక్సాపూర్

ఈప్రాంత పసుపు రైతులకు అన్ని రకాల సూచనలు ఇస్తూ రైతులకు అందుబాటులో ఉండేందుకు ఈ పసుపు పరిశోధన కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలి. అందుకు అవసరమైన సిబ్బంది, శాస్త్రవేత్తలను నియమించి పసుపు పండించే రైతులకు అన్నివిధాల సూచనలు, సలహాలు, పంటల సాగులో మేళకువలు, పద్ధతులను అందించేలా చర్యలు చేపట్టాలి.



పసుపు పరిశోధన కేంద్రం ఏడెకరాల ఖాళీ స్థలంలో పంటలను ఆరబెట్టుకుంటున్న రైతులు



తుప్పపట్టి పోయిన బోర్డు



విద్యుద్దీపాలంకరణలో వెలిగిపోతున్న జగదాంబా దేవి ఆలయం

జగదాంబా దేవి ఆలయంలో జాతర ఉత్సవాలు ప్రారంభం

కమ్మర్‌పల్లి, జనవరి 31: (ఆంధ్రజ్యోతి) : కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామ శివారులో కొలువుదీరిన మాతా జగదాంబా (శుక్రవారం దేవి) ఆలయంలో జాతర ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అమ్మవారి పల్లకి ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం అమ్మవారికి అభిషేకం, సామూహిక కుంకుమార్చన, మహాచండీయాగం, సాయంత్రం గంగాజలాలతో రథశుద్ధి, వసంత పంచమి, అమ్మవారి జాతర ఉత్సవం, మహాబలి, అన్నదానం, రథోత్సవం, రాత్రికి డోలోత్సవం, సోమవారం ఉదయం పూర్ణాహుతి, అమ్మవారికి వసంతోత్సవం, అమ్మవారికి పుష్కరస్నానం, సాయంత్రం పల్లకీసేవ, జాతర ఉత్సవాల ముగింపు ఉంటుందని ఆలయ అర్చకులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్నిఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



ఆలయంలోని జగదాంబా దేవి



దేవి ఆలయ ముఖ ద్వారం

మెండోరలో వైభవంగా కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు



విద్యుత్ కాంతుల్లో కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం

మెండోర, జనవరి31 (ఆంధ్రజ్యోతి) మండల కేంద్రంలో కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం పదవ వార్షికోత్సవాలు అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉత్సవాలు నేటి నుంచి 3వ తేదీ వరకు జరగనున్నాయని, వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు. ఉత్సవాలలో భాగంగా స్వామివారి గోవిందనామాలను గ్రామవీదులగుండా ఊరేగించి ప్రతిష్ఠాపన చేశారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాటు చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. నేడు ధ్వజారోహణం, దేవత ఆహ్వానం, రాత్రి స్వామివారి ఎదుర్కోలు జరగనున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరింది.



అమెరికా బృందం సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

సాయిబాబా ఆలయాన్ని సందర్శించిన అమెరికా బృందం

నసురుల్లాబాద్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): నెమలి సాయిబాబా ఆలయాన్ని శుక్రవారం అమెరికా బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను, ప్రత్యేక పూజ, అభిషేకాలను వారు తిలకించారు. అనంతరం ఆలయ వేద పండితులు వారికి శాలువాలతో సన్మానించి ప్రత్యేక పూజాకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, డి.ఎస్ఆర్ రాజు, అనుపాల్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొల్గొన్నారు.



పచ్చలనడ్కుడ పెద్దవాగు సమీపంలో మొక్కజొన్న పంట చెను చుట్టూ చుట్టిన పాత చీరలు

చీర కట్టిన చేను

• పంటను కాపాడేందుకు రైతుల నానా తంటాలు

వేల్పూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి) అడవి పందుల బెడద నుంచి మొక్కజొన్న పంటను రక్షించడానికి రైతులు నానా తంటాలు పడుతున్నారు. పాత చీరలను కంచెగా కట్టి రక్షించుకుంటున్నారు. ఈ సీజన్‌లో రైతులు మొక్కజొన్నను సాగుచేశారు. వేల్పూర్, మోర్తాడ్, కమ్మర్‌పల్లి, బాల్కొండ, మెండోర, ముప్కాల్, ఆర్మూర్, తదితర మండలాల్లో మొక్కజొన్న పంట సాగు చేస్తున్నారు. ప్రస్తుతం కంకులు పెరుగుతున్న సమయంలో పంటపై అడవి పందుల దాడి చేసే అవకాశాలు ఉంటాయి. దీంతో పంటలు రక్షించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నారు. మొక్కజొన్న తోటలోకి అడవి పందులు రాకుండా నియంత్రించడానికి రైతులు చీరలను పంట చుట్టూ చుట్టారు. దీనివల్ల అడవిపందులు పంట వైపు వచ్చినా చీరలను తగలగానే మనుషులు ఉన్నారనే భయంతో చేనులోకి దూరవని రైతులు అంటున్నారు.



అన్నారంలో అర్ధాంతరంగా నిలిచిన గోదాం నిర్మాణ పనులు

నిధుల్లేక నిలిచిన గోదాం నిర్మాణ పనులు

బీర్కూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలంలోని మిర్జాపూర్ సహకార సంఘం పరిధిలో గల అన్నారంలో నూతనంగా నిర్మిస్తున్న గోదాం నిర్మాణ పనులు నిధుల లేమితో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. పాలకవర్గ సభ్యులు రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అన్నారం గ్రామంలో గోదాం నిర్మించాలని నిర్ణయించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో అప్పటి రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి రూ.10 లక్షల మంజూరు చేశారు. అయితే సదరు కాంట్రాక్టర్ రూ.10లక్షల నిధుల మేరకు గోదాం నిర్మాణ పనులు చేపట్టారు. గోదాంపూర్తి కావడానికి మరిన్ని నిధులు అవసరమయ్యాయి. నిధులు మంజూరు కాకపోవడం, అంతలోనే శాసనసభ ఎన్నికలు జరగడం ప్రభుత్వం మారిపోవడంతో గోదాం నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. అనంతరం మిర్జాపూర్ సహకారసంఘం అధ్యక్ష పదవికి అవిశ్వాస తీర్మానం పెట్టడంతో అధ్యక్షుడు పదవి సైతం తప్పుకున్నాడు. అప్పటి నుంచి పనులు ముందుకు సాగాలేదు. కొత్తగా అధ్యక్ష పదవి చేపట్టిన రాంబాబు గోదాం నిర్మాణానికి కృషి చేస్తామని చెప్తున్నారు. త్వరలో పనులు ప్రారంభించి గోదాం పూర్తి స్థాయిలో నిర్మిస్తామన్నారు. గోదాంనిర్మాణ పనులుపూర్తి చేసి ఉపయోగంలోకి తేవాలని రైతులు కోరుతున్నారు.

'ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు'

ముప్కాల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగు మంచి దిగుబడి సాధించి అధిక లాభాలు పొందవచ్చని, రైతులు అధిక సంఖ్యలో ఆయిల్‌ఫాం సాగు చేయాలని జిల్లా ఉద్యవన శాఖ అధికారి రుద్ర వినాయక్ తెలిపారు. శుక్రవారం బాల్కొండ మండలం జలాల్‌పూర్ గ్రామంలో ఉద్యాన శాఖ, ప్రీ యూనిక్ ఆయిల్ కంపెనీ వారు సంయుక్తంగా పంట నిర్వహణపై రైతులకు శిక్షణ సదస్సు నిర్వహించారు. ఆయిల్‌ఫాం పంట వేసుకున్న రైతులు తప్పనిసరిగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ మూడు నెలలో కోసారి సిపార్సు చేసిన మోతాదులో మొక్కలకు ఎరువులు వేయాలని వివరించారు. శిక్షణలో ఆయిల్ పామ్ కంపెనీ క్లస్టర్ ప్రతినిధి తరుణ్, వంశీ, మోరాజ్, రైతులు గడ్డం రాజేందర్, గడ్డంగారెడ్డి, గుండెటి గంగారెడ్డి, సరికెల గంగారాం, గంగన్న ఉన్నారు.

వాసవి మాతకు ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

బోధన్ రూరల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు అధికసంఖ్యలో పాల్గొని వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆవిర్భావం గురించి వివరించారు. వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణను పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కొత్త రాజేశ్వర్, వెంకటేశం, కంటాల రమేష్, కొత్త రవీందర్ గుప్తా, వాసర గంగాధర్, సంతోష్, బిళ్లకంటి అనిల్, పబ్బ మురళి, ఎక్కెల్లి రామకృష్ణ, వేణు గోపాల్, మహిళలు, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే


మద్నూర్ / నిజాంసాగర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో ఎలక్షన్స్ సందర్భంగా కాంగ్రెస్ పారీట అభ్యర్థి, ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరికి మద్దతుగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఎలక్షన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా కొనసాగుతుందని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాలని బలంగా కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ చౌదరి భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని ధీమా వ్యక్తంచేశారు. ఆయనతోపాటు మద్నూర్ మండలం సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస పటేల్, డోంగ్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజుపటేల్ ఉన్నారు. అలాగే ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోని కేంద్ర న్యాయశాఖ మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీడబ్ల్యూసీ సభ్యులు సల్మాన్ కుర్షిద్‌ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఢిల్లీ తాజా రాజకీయ పరిస్థితులపై ఎలక్షన్ గురించి వారు చర్చించుకుంటున్నారు.



ప్రచారంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే

స్కాట్ బెటర్ సంస్థలో 70 మందికి ఉద్యోగాలు

నిజామాబాద్ అర్బన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): వేగంగా అభివృద్ధి చెందుతున్న అమెరికన్ ఇండియన్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ స్టార్టప్ అయిన స్కాట్‌బెటర్, తెలంగాణ ప్రభుత్వం ఐటీఅండ్‌సీ విభాగం, తెలంగాణ అకాడమి ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)తో కలిసి పనిచేసే ఆర్టిఫిషియల్ రంగంలో స్థానిక యువతకు నైపుణ్య శిక్షణను అందించడ మే కాకుండా ఉపాధి అవకాశాలను సైతం కల్పించింది. అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న స్కాట్ బెటర్ సంస్థ తెలంగాణలోని నిజామాబాద్ నగరంలోని ఐటీ హబ్‌లో తన రెండోశాఖను ఏర్పాటు చేసింది. ప్రపంచంలో ప్రస్తుతం ఉన్న ఏఐ విశిష్టతను తెలియ జేస్తూ నైపుణ్య శిక్షణను అందించడమే కాకుండా శిక్షణ పూర్తి చేసుకున్న 70మంది యువతీ యువకులకు తమ కంపెనీ ఎంపిక చేసుకుంది. ఈ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్‌లోని ఐటీ హబ్‌లో ఉద్యోగాలు సాధించిన 30 మందికి టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా కాల్ లెటర్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ లాంటి ద్వితీయ శ్రేణి నగరాల్లో సంస్థను స్థాపించడం శుభపరిణామమని ప్రపంచ వ్యాప్తంగా రానున్న రోజుల్లో నడిచేది ఏఐ రంగమేనని అన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు యువతలో ఏఐ నైపుణ్యాన్ని పెంపొందించడానికి దోహదపడుతాయని అన్నారు. కంపెనీని స్థాపించడమే కాకుండా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం పట్ల కంపెనీ ప్రతినిధులైన రక్షిత్, రాఘవులను ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో టాస్క్ ప్రతిని ధులు శ్రీనాథ్‌రెడ్డి, రఘుతేజ, హన్మంతు, స్కాట్ బెటర్ సీనియర్ టీమ్ లీటర్ ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.



కాల్ లెటర్స్ అందజేస్తున్న దృశ్యం

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

● డీఆర్‌డీవో పీడీ సురేందర్



ఎల్లమ్మ తండాలో తాగునీటి ట్యాంకును పరిశీలిస్తున్న డీఆర్‌డీవో పీడీ



పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు

లింగంపేట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఏ గ్రామంలోను తాగునీటి సమస్య రాకుండా ముందుగానే గుర్తించి పరిష్కార మార్గాన్ని చూసుకోవాలని డీఆర్‌డీవో పీడీ సురేందర్ అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని ఎల్లమ్మ తండా గ్రామ పంచాయితీని ఆయన తనిఖీ చేశారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా పరిష్కరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, ఎంపీవో మలహరిలతో పాటు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి

నాగిరెడ్డిపేట: రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని నాగిరెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారిణి రత్నం సంబంధిత అధికారుల ఆదేశించారు. శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ వేసవి ప్రారంభమౌతున్న దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున నీటి ఎద్దడి తలెత్తే గ్రామాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళికా బద్ధంగా మిషన్ భగీరథ నీరు గ్రామాల్లో క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న గ్రామాల్లో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాల్లో త్రాగునీరు వృథా కాకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గ్రామీణ నీటి పారుదలశాఖ అధికారులు నీటి సమస్య ఉంటే వెంటనే పరిష్కరించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మిషన భగీరథ నీరు ప్రతీరోజు సరఫరా అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, గ్రామీణ నీటిపారుదలశాఖ ఏఈ రాజు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: జుక్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో రానున్న రోజుల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నీటి ఎద్దడి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎండకాలం వస్తున్నందున పంచాయతీ కార్యదర్శులు గ్రామాల వారీగా పరిస్థితిని సమీక్షించి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు గాని మిషన్ భగీరథ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అంతేగాక గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భాస్కరన్, ఎంపీవో రాము, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నయీం, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మద్నూర్ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఉమ్మడి మద్నూర్ మండలంలో రెండు ఎంపీటీసీలను ఏర్పాటు చేయండి

మద్నూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఉమ్మడి మద్నూర్ మండలంలో విడుదలచేసిన ఎంపీటీసీ పరిధిలతో పాటు కొత్తగా మరో రెండు ఎంపీటీసీ స్థానాలను పెంచాలని కోరుతూ బీజేపీ నాయకులు ఎంపీడీవో రాణికి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో విడుదల చేసిన ఎంపీటీసీల ప్రకారం మద్నూర్ మం డలానికి 12 ఎంపీటీసీ స్థానాలను డోంగ్లి మండలానికి ఐదు ఎంపీటీసీ స్థానాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఐదువేల జనా భా ఉన్న ప్రతీ గ్రామానికి ఎంపీటీసీ పరిధిలో ఏర్పాటు చేయాలని ఆ ప్రకారం ఉమ్మడి మద్నూర్ మండలంలో మరో రెండు ఎంపీటీసీ స్థానాలను పెంచాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు తుకారం, నాయకులు వెంకట్ కాలే, విజయ్, కృష్ణ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

గోజేగావ్, తడిహిప్పర్గ గ్రామాలతో ఎంపీటీసీ ఏర్పాటు చేయాలి

మద్నూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎంపీటీసీల పరిధిలను తగ్గించాలని పెంచా లని కోరుతూ ఆయా గ్రామాల ప్రజలు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. మద్నూర్ ఎంపీటీసీ పరిధిలో కలిసినటువంటి తడిహిపర్గా గోజేగావ్ గ్రామాలను మద్నూర్ ఎంపీటీసీ పరిధి నుంచి తొలగించి రెండు గ్రామాలతో ఎంపీటీసీ ఏర్పాటు చేయాలని గ్రామస్థులు, ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పలువురి ఎంపిక

కామారెడ్డిటౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): 71వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కామారెడ్డి జిల్లా నుంచి పలువురు ఎంపికైనట్లు జిల్లా కబడ్డీ సంఘం ప్రధానకార్యదర్శి రంగ వెంకటేశ్వర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లయోల ఉన్నత పాఠశాలలో సెలక్షన్స్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. కబడ్డీ పోటీల్లో రవికుమార్, వంశీ, సందీప్, నవీన్,విష్ణువర్ధన్, ఆంజనేయులు, అజయ్, శివస్వామి, అజయ్, అబిలాష్, శ్రావణ్‌రెడ్డి, నాగశ్రీను, విఠల్, పవన్‌లు ఎంపికైటనట్లు తెలిపారు. వీరంతా ఈనెల 4 నుంచి 7 వరకు ఆదిలాబాద్‌లో జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

భిక్కనూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా పురం రాజమౌళి ఎన్నిక

భిక్కనూరు, జనవరి 31(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు శుక్రవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షుడిగా పురం రాజమౌళి ప్రధానకార్యదర్శిగా చల్లా లక్ష్మణ్, కోశాధికారిగా కోడిప్యాక వెంకటేశం ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన పూర్తి సమయాన్ని కేటాయించడంతో పాటుగా సభ్యులందరిని కలుపుకుని ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.

మహ్మద్‌నగర్ ఎంపీడీవోగా అనిత బాధ్యతల స్వీకరణ



నిజాంసాగర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): కొత్తగా ఏర్పాటు అయినర మహ్మద్‌నగర్ మండలంలో ఎంపీడీవో కార్యాలయాన్ని శుక్రవారం అధికారులు ప్రారం భించారు. మహ్మద్ నగర్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా నిజాంసాగర్ మండల పంచాయతీ అధికారి ఎంపీడీవోగా నియమించారు. ఈ మేరకు ఆమె ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ స్థానాల సవరణ జాబితాలను వచ్చే ఆపేక్షణలు స్వీకరించనున్నారు. ఎంపీడీవో గంగాధర్ ఆమెకు ఎంపీడీవో బాధ్యతలు అప్పగించారు.

మూడు గ్రామాలతో ఎంపీటీసీ ఏర్పాటు చేయాలి



మద్నూర్ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

మద్నూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండలంలోని నూతన ఎంపీటీసీల పరిధిలను ప్రభుత్వం నిర్ధారించింది. ధోతి, మల్లాపూర్, మారేపల్లి, లక్ష్మాపూర్, మెగా గ్రామాలను కలి పి ఎంపీటీసీ పరిధిని నిర్ణయించింది. ధోతి, మల్లాపూర్ మారేపల్లి పంచాయతీలను ఒక ఎంపీటీసీగా నిర్ధారించాలని మోగా గ్రామాన్ని మా ఎంపీటీసీ పరిధి నుంచి తొలగించాలని, మూడు గ్రామాలైన ధోతి, మల్లాపూర్, మారేపల్లి ప్రజలు, నాయకులు పార్టీలకు అతీతంగా మద్నూర్ ఎంపీడీవో రాణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధోతి మాజీ సర్పంచ్ కాశీనాథ్ పటేల్, మల్లాపూర్ మాజీ ఎంపీటీసీ సంజయ్, నాయకులు శ్రీకాంత్ పటేల్, ప్రవీణ్, వసంత్‌రావు, వీరేష్‌గొండ, శాంతేశ్వరప్ప, శ్రీకాంత్, మూడు గ్రామాల ఓటర్ల మేరకు ఎంపీటీసీని ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు.

పాఠశాల ఆవరణలో రక్తం మరకలు

● భయాందోళనకు గురైన విద్యార్థులు, ఉపాధ్యాయులు

భిక్కనూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): పాఠశాల ఆవరణలో రక్తం మరకలు ఉండటంతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యా యులు, గ్రామస్థులు తీవ్ర ఆందోళనకు గురైనా సంఘటన భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే పెద్దమల్లారెడ్డి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన గది ఎదుట పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రక్తం మరకలు ఉండటం గమనించి భయాందోళనకు గురయ్యారు. ఈ విషయాన్ని ఎంఈవో రాజ్‌గంగారెడ్డి దృష్టికి పాఠశాల హెచ్‌ఎం ప్రేమ్‌గిరి తీసుకెళ్లి పోలీసులకు సమాచారం అందజేశారు.

విద్యుత్ లైన్‌లు మంజూరు చేయించిన షబ్బీర్

దోమకొండ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండలంతో పాటుగా బీబీపేట, భిక్కనూరు, మాచారెడ్డి మండలాలతో పాటుగా 20మండలాలకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ 132.. 11లైన్లు మంజూరు చేయించడం పట్ల దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం మాజీ జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి మాట్లాడుతూ సరంపల్లిలో 220కేవీ సబ్‌స్టేషన్ నుండి గతంలో దోమకొండ సబ్‌స్టేషన్ ద్వారా 132 11కేవీ సబ్‌స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యేదని అవసరాల దృష్ట్యా కరెంట్ ఎక్కువ అవసరం ఉండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోని రాగానే విద్యుత్ సమస్యను పరిష్కరించాలన్న ఉద్దేశంతో సీఎంతో మాట్లాడి షబ్బీర్ అలీ 132 విద్యుత్ లైనును సరఫరా చేయించాడన్నారు. ఈ మేరకు షబ్బీర్‌అలీకి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, సంతోష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోను సన్మానించిన గ్రంథాలయ చైర్మన్

కామారెడ్డిటౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి ఆర్డీవో రంగనాథ్‌రావు శుక్రవారం ఉద్యోగవిరమణ చేస్తున్న సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దిచంద్రకాంత్‌రెడ్డి ఆయనను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పని ఒత్తిళ్లతో ఇబ్బందులు పడిన కూడా ఒక ఉద్యోగిప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తాడన్నారు. ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమని వారి విలువైన సూచనలు,సలహాలు అవసరమైనప్పుడు అందించాలని ఆశిస్తున్నామని తెలిపారు.

సిద్ధరామేశ్వరనగర్ వీడీసీ చైర్మన్‌కు పరామర్శ

భిక్కనూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని సిద్ధరామేశ్వర నగర్ గ్రామ వీడీసీ చైర్మన్ బోనాల శ్రీనివాస్‌ను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ శుక్రవారం పరామర్శించారు. శ్రీనివాస్ తల్లి బోనాల బాలమణి గత మూడు రోజుల క్రితం మరణించగా మాజీ ఎమ్మెల్యే మృతురాలి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి శ్రీనివాస్‌తో పాటుగా వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్ది స్వామి, బుర్రిగోపాల్, బోయిని బలరాం, శ్రీనివాస్, కళ్యాకర్ ప్రభు, నర్సింలు, సిద్దరాములు పాల్గొన్నారు.

ముత్యంపేట మాజీ ఉపసర్పంచ్‌పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

కామారెడ్డి టౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రహరీ కూల్చివేసిన మాజీ ఉపసర్పంచ్ శిరీష్‌గౌడ్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. బుధవారం రాత్రి శిరీష్‌గౌడ్ తన సహచరులు కలిసి డీసీ ఎం వ్యాన్‌తో గుద్దికూల్చివేశాడని ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఎస్పీ సింధూశర్మకు ఫోన్ ద్వారా జరిగిన విషయంపై వివరించి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో ఎవరైన ప్రభుత్వ, ప్రజల ఆస్తులపై చట్టపరమైన కార్యకలపాలకు పాల్పడితే ఉరుకునేది లేదని హెచ్చరించారు.

అచ్చంపేట ఆరేపల్లి ఎంపీటీసీ స్థానాలను యథావిధిగా కొనసాగించాలి

నిజాంసాగర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అచ్చంపేట్ ఆరేపల్లి ఎంపీటీసీ స్థానాలను యథావిధిగా కొనసాగించాలంటూ శుక్రవారం స్థానిక ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. మహ్మద్‌నగర్ కొత్త మండలం కావడంతో నిజాంసాగర్ మండలంలో ఎంపీటీసీ స్థానాలను కుదించారు. దీంతో అచ్చంపేట బ్రాహ్మణ పల్లి ఆరేపల్లి గ్రామాల ప్రజలు ఎంపీడీవోను కలిశారు.అరేపల్లి ఎంపీటీసీ తొలగించి అచ్చంపేటలో విలీనం చేయడం సమంజసం కాదని ఎంపీడీవోకు వివ రించారు. అచ్చంపేట ఎంపీటీసీ స్థానాలను వేరు వేరుగా ఉండాలని కోరారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులకు సిఫారసు చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట, బ్రాహ్మణపల్లి ఆరేపల్లి, ఆఆర్‌ఎస్, బీజేపీ నాయకులు ఉన్నారు.

సిద్ధరామేశ్వర ఆలయంలో యోగా గురువు ప్రత్యేక పూజలు



సిద్ధరామేశ్వరాలయంలో పరమార్థ దేవ్ గురుజీని సన్మానిస్తున్న దృశ్యం

భిక్కనూరు, జనవరి 31(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా బాసిల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయాన్ని ప్రముఖ యోగా గురువు స్వామి పరమార్థ దేవ్ గురూజీ శుక్ర వారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ చరిత్రను ఆలయ సిబ్బంది, అర్చకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గురూజీని సన్మానించి స్వామివారి చిత్ర పటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి, ఆలయ చైర్మన్ మహేందర్‌రెడ్డి, ఈవో శ్రీధర్, తాటిపాముల లింబాద్రి పాల్గొన్నారు.

మాల సంఘం ఆధ్వర్యంలో గద్దర్ జయంతి

బాన్సువాడ టౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శుక్రవారం మాల సంఘం ఆధ్వర్యంలో ప్రజాగాయకుడు గద్దర్ జయంతి నిర్వహించారు. గద్దర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాన్సువాడ డివిజన్ అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, తన ఆట, పాటలతో సమాజాన్ని చైతన్య పరుస్తూ విప్లవ కవిగా గొప్ప వ్యక్తి గద్దర్ అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యాల సంతోష్, బంగారు మైశయ్య, కుమ్మరి రాజు, భూషణ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఉత్తమ కానిస్టేబుల్‌గా రాజాగౌడ్

భిక్కనూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న దోమకొండ మండలం గొట్టి ముక్కుల గ్రామానికి చెందిన రాజాగౌడ్ శుక్రవారం జిల్లా ఎస్పీ సింధూశర్మ చేతులమీదుగా ఉత్తమ కానిస్టేబుల్‌గా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన నేపథ్యంలో రా జాగౌడ్‌కు ఈ అవార్డు వరించింది. కాగా అవార్డును అందుకున్న రాజాగౌడ్‌కు భిక్కనూరు సీఐ సంపత్‌కుమార్, ఎస్సై ఆంజనేయులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామాల్లో రెవెన్యూ, అటవీ శాఖ జాయింట్ సర్వే

పెద్ద కొడప్‌గల్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్ద కొడప్‌గల్, బేగంపూర్ గ్రామాల్లో శుక్రవారం అటవీ శాఖ, రెవిన్యూ శాఖల అధికారులు జాయింట్ సర్వే నిర్వహించారు. పెద్ద కొడప్‌గల్ పరిధిలో 337 సర్వే నెంబర్‌తో పాటు బేగంపూర్ గ్రామంలో 102 సర్వే నెంబర్లలో గల భూములు అటవీ శాఖ పరిధిలో ఉన్నాయంటూ రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు రాకపోవడంతో అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో శుక్రవారం అటవీ, రెవిన్యూ శాఖలకు చెందిన అధికారులు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్‌ఐ అంజయ్య, మండల సర్వేయర్ షైమదీ బేగం, డోంగ్లీ సర్వేయర్ వెంకన్న, పారెస్ట్ బీట్ అధికారి శరత్ చంద్ర, రికార్డు అసిస్టెంట్ మల్లేషం పాల్గొన్నారు.

బకాయి వేతనాల కోసం హాస్పిటల్ కార్మికుల ధర్నా

బాన్సువాడ, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): శుక్రవారం బాన్సువాడ ఎంసీహెచ్ హాస్పిటల్ ముందు నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ బాన్సువాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు మాట్లాడు తూ నాలుగు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పనుల నుంచి తొలగించిన ఇద్దరు మహిళా కార్మికులను పనిలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు నాలుగు నెలల జీతాలు రాకపోవడం తో డ్వాక్రా గ్రూపు డబ్బులు కట్టలేక పాలబిల్లు, టీవీ బిల్లు కట్టలేక, పిల్లలకు స్కూల్ ఫీజులు కట్టలేక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నా రని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు నెల జీతాలు వెంటనే కార్మికుల ఖాతాకు జమ చే యాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రేణుక సురేఖ సుశీల, గంగారం, సాయిలు, రజియా బేగం, రాజేశ్వరి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ



ఎల్లారెడ్డి జడ్పీ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేస్తున్న ఆర్డీవో

ఎల్లారెడ్డి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం వికటించడం వల్ల ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని ఆర్డీవో ప్రభాకర్ ఆదేశించారు. శుక్రవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంటశాలలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వంట సామగ్రి ఎప్పటికప్పుడు తెచ్చుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ చరణ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

భిక్కనూరు ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ టాలెంట్ టెస్ట్

భిక్కనూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 25మంది విద్యార్థులు హాజరై ప్రతిభ కనబరిచారు.

రైతులు సాగు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● జిల్లా న్యాయసేవాధికార సెక్రెటరీ నాగరాణి



భిక్కనూరులో మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సెక్రెటరీ నాగరాణి

భిక్కనూరు, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): రైతులు సాగు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సెక్రెటరీ నాగరాణి అన్నారు. శుక్రవారం భిక్కనూరు రైతువేదికలో రైతులతో న్యాయచైతన్య సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనా లు కొనుగోలు మొదలు మార్కెట్‌లో ఆ పంటను విక్రయించే వరకు ఎదురయ్యే న్యాయపరమైన సమస్యలను అగ్రిలీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా పరిష్కరించుకోవచ్చునని అన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తలపై కేసులు పెడితే సహించం

లింగంపేట, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్ నాయకులు బెదిరిస్తున్నారని బీఆర్‌ఎస్ కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోదు పెట్టిస్తున్నారని అలా చేస్తే సహించేది లేదని బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దివిటి రమేష్ అన్నారు. ఆయన శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన బీఆర్‌ఎస్ కార్యకర్తలను బెదిరిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలు అముల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ముదాం సాయిలు, బండి నర్సింలు, గన్ను నాయక్, సాయిరాం, లక్ష్మణ్, భాస్కర్‌లతో పాటు మండలంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు ఉన్నారు.

బీసీ గురుకుల పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం

బీర్కూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని బీసీ బాలుర గురుకుల పాఠశాలలో చేరేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శివ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు వారిలోనైపుణ్యాలను వెలికి తీయాలనే లక్ష్యంతో ప్రభుత్వం గురుకుల పాఠశాలలను నెలకొల్పిందన్నారు. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యను బోధిస్తున్నారన్నారు. అయితే విద్యార్థులు 5వ తరగతిలో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీ స్థానాలకు కూడా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 01.02.2025 చివరి తేదీ ఉన్నందున విద్యార్థులు తల్లిదండ్రులు గమనించాలన్నారు.

రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోండి

బీర్కూర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు రైతు భరోసా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు రైతులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 01.01.2025 వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయం పొందడానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం లేదా డిజిటల్ సంతకం అయినా జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్‌ను దరఖాస్తు ఫారంతో జోడించి ఏఈవోకు అందించాలన్నారు. గతంలో రైతు బంధు పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు.

ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీల ఏర్పాటు

కామారెడ్డిటౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాలో త్వరలో ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీలను ఏర్పాటుచేయనున్నట్లు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గజ్జల భిక్షపతి అన్నారు. రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు అన్ని జిల్లాలో ముదిరాజ్ కార్యవర్గాలు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత



రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు

బిచ్కుంద, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సీతారాంపల్లి తండాకు చెందిన సరిచంద్ శుక్రవారం 25 బస్తాల రేషన్‌బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై మోహన్‌రెడ్డి తెలిపారు. పట్టుబడిన బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి కేసు నమోదు చేసినటు ఎస్సై వివరించారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ రవాణాలకు పాల్పడితే వాహనాలు సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

కొనసాగుతున్న చెరుకు క్రషింగ్

సదాశివనగర్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): అడ్లూర్ ఎల్లారెడ్డి గాయత్రి చక్కెర కర్మాగారంలో చెరుకు క్రషింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్‌రావు తెలిపారు. 83 రోజులుగా 2,59,306 టన్నుల చెరుకు క్రషింగ్ నిర్వహించగా 2,73,640 బస్తాల చక్కెర ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. రోజుకు 3 వేల టన్నుల చెరుకు క్రషింగ్ నిర్వహిస్తూ 3900 బస్తాల చక్కెర ఉత్పత్తి చేస్తున్నామన్నారు. రైతులు తమకు కేటాయించిన పరిమిట్ల ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా చెరుకు తరలించి ఈసీజన్ క్రషింగ్ ప్రశాంతంగా కొనసాగేవిధంగా తోడ్పాటును అందించాలని కోరారు. ప్రస్తుతం రికవరి రేటు 10.78 శాతం కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు.

దివ్యాంగుల ఆర్థిక ప్రోత్సాహక పథకం గడువు పెంపు

కామారెడ్డి టౌన్, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగుల ఆర్థిక ప్రోత్సాహక పథకం (ఎకనామికల్ రిహబిలిటేషన్ స్కీం) దరఖాస్తు గడువు ఈ నెల 12 వరకు పొడిగించడం జరుగుతుందని ఐసీడీఎస్ పీడీ ప్రమీల ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు జీవనోపాధి అవకాశాలను కల్పించడం కోసం బ్యాంకు లింకేజీ లేకుండా నేరుగా రూ.50 వేలు సబ్సిడితో 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు 28 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 25 మండలాలు, 3 మున్సిపాలిటీలకు 100శాతం రాయితీతో అందించనున్నట్లు తెలిపారు.

నేడు ఎల్లారెడ్డిలో కోర్టు భవనాలకు శంకుస్థాపన

ఎల్లారెడ్డి, జనవరి 31 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని రెండు కోర్టు భవనాలు న్యాయమూర్తి, నివాస భవనాలు మంజూరైనట్లు బార్ కౌన్సిల్ సభ్యులు తెలిపారు. ఈ మేరకు రూ.25.2 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పనుల శంకుస్థాపనకు హైకోర్టు న్యాయమూర్తులు శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ శనివారం రానున్నట్లు వెల్లడించారు. వారితో పాటు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, వరప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

శాంతి - సంక్రాంతికి వస్తున్నాం
దర్శన్ - పుష్ప-2
ప్రియా 70 - డాకు మహారాజ్
ప్రియా 35 - గేమ్ చేంజర్

బాన్సువాడ

మహేశ్వరి - సంక్రాంతికి వస్తున్నాం
వెంకటేశ్వర - డాకు మహారాజ్

చికెన్ ధరలు



రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	160
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

